20 నుంచి వయోధికుల క్రీడా పోటీలు

సనత్‌నగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఆసరా సర్కిల్ 17 కమిటీ ఆధ్వర్యంలో మోడల్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఈనెల 20, 21 తేదీల్లో వయోధికులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు జె.శేషతల్పసాయి తెలిపారు. 60 ఏళ్ల పైబడిన వారికి క్యారమ్స్, జీకే, చదరంగం, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, బ్రిస్క్ వాక్, తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న వారు 9493974300 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.


అయ్యప్ప పడిపూజలో భక్తులు

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ఎర్రగడ్డ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని బి శంకర్‌లాల్ నగర్‌లో ఆదివారం అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా జరిగింది. సుశీలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుశీలమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్పస్వాములు, రేవూరి గణపతి, అన్నదొర, ఎస్ గోపి, టింకు, బాబు తదితరులు పాల్గొన్నారు.


గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కనులపండువగా గోదాదేవి కల్యాణం

బంజారాహిల్స్, జనవరి 14(ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం కనులపండువగా జరిగింది. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వర కల్యాణ మండపంలో గోదాదేవి కల్యాణం చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లావణ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు ట్రోఫీ, నగదు బహుమతి అందజేస్తున్న విజయారెడ్డి

పీజేఆర్ క్రికెట్ కప్ విజేత శాఖా స్ట్రైకర్స్ జట్టు

ఖైరతాబాద్ జనవరి 14(ఆంధ్రజ్యోతి): పీజేఆర్ జయంతి సందర్భంగా ఖైరతాబాద్ శాఖా మైదానంలో 3 రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో ఖైరతాబాద్‌కు చెందిన శాఖా స్ట్రైకర్స్ జట్టు ట్రోఫీ గెలుచుకుంది. 60 జట్లు ఈ టోర్నమెంట్‌లో హోరాహోరీగా డే అండ్ నైట్ గా జరిగిన పోటీల్లో ఇమ్రాన్ లెవెన్ జట్టుపై శాఖా స్ట్రైకర్స్ జట్టు విజయం సాధించింది. విజేతలకు 25 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేశారు. ఇమ్రాన్ జట్టుకు 10 వేల రూపాయల బహుమతిని పీజేఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయారెడ్డి అందించారు.

● సన్మానం


సనత్‌నగర్ మోడల్ కాలనీకి చెందిన 101 ఏళ్లు పూర్తి చేసుకున్న కల్లూరి రమాదేవిని సన్మానిస్తున్న జేఎస్‌టీ శాయి తదితరులు.
- సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

బాధితురాలికి అండగా శరత్‌చంద్ర

రూ.50వేల విలువైన కృత్రిమ కాలు అందజేత



ఏఎస్‌రావునగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డ భగత్ నగర్‌కు చెందిన లక్ష్మీసరోజినీ నాయుడు అనే నిరుపేద మహిళకు అనారోగ్యం కారణంగా వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా ఒక కాలును తొలగించారు. నడవలేని స్థితిలో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోలేక బాధపడుతున్న ఆమె దీనస్థితి గురించి తెలుసుకున్న ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పేదర్ల చరత్‌చంద్రచౌదరి చలించిపోయాడు. ఆదివారం బాధితురాలికి రూ.50వేల విలువైన కృత్రిమ కాలును ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శరత్‌చంద్రచౌదరి మాట్లాడుతూ నిరుపేదలకు ఆపత్కాలంలో తాను ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు.

గుంతకల్ రైలులో దొంగతనం

బర్కత్‌పుర, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): గుంతకల్ రైలులో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌లోని కుల్కచర్ల గ్రామానికి చెందిన కృష్ణయ్య భార్య గొల్ల విజయలక్ష్మి(28) మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో బోధన్ - గుంతకల్ రైలు ఎక్కి మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా మార్గమధ్య కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బ్యాగును చూసుకునే సరికి అందులో ఉన్న 2.50 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఆదివారం విజయలక్ష్మి కాచిగూడ రైల్వేపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.

ఊరెళ్లకున్నా.. ఉల్లాసంగా..

● పల్లెదనం.. ఆనందమయం ● నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు

బంజారాహిల్స్, జనవరి 14(ఆంధ్రజ్యోతి): అయ్యో..! సంక్రాంతికి సెలవు దొరకలేదా? పిల్లలకేమో ఊళ్లో పండుగ సంబరాన్ని చూపిస్తానని మాటిచ్చాను. కానీ కుదిరేలా లేదు.. భోగి మంటలు.. గొబ్బెమ్మలు, ముత్యాల ముగ్గులు.. డూ.. డూ.. బసవన్నలు.. సన్నాయి మేళాలు.. ఇలా అన్నింటిని పిల్లలకు దగ్గరుండి చూపించి మరీ చెబుదామనుకున్నాను. ఇంట్లో ఊరికి వెళ్లడం లేదనే విషయం తెలిస్తే గగ్గోలు పెడుతారంటూ మిత్రులతో చెప్పుతున్నాడు ఓ కార్పొరేట్ సంస్థలో పని చేస్తున్న రాజేష్.

'సంక్రాంతికి విశాఖపట్నం వెళ్లాల్సిన నేను ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా ట్రైన్ టికెట్ బుక్ చేయడానికి కుదరలేదు. ఆ తర్వాత చూస్తే టికెట్లన్నీ ఫుల్.. పిల్లలతో ట్రైన్‌లో నిల్చొని వెళ్లాలంటే కుదిరేలా లేదు. పండుగ ఇక్కడే జరుపుకోవాలి' పరిస్థితి కిషోర్‌ది.

ఇలానే చాలా మంది పట్నంలో ఉంటూ పండుగకు ఇంటికి వెళ్లలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కుటుంబసభ్యులతో ఊరికి వెళ్లాలని ఆరాటపడే వారికి, తాతయ్య, నానమ్మలను చూడాలని ముచ్చటపడే చిన్నారులకు ఈ పరిస్థితి ఇబ్బందే.. అయినా నగరంలో కొన్ని చోట్ల పల్లె వాతావరణంలో పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పల్లె వాతావరణాన్ని ఏ మాత్రం తీసిపోకుండా ముస్తాబవుతోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, శ్రీనగర్‌కాలనీ, మాదాపూర్ ప్రాంతాల్లో పల్లె వాతావరణంలో పండుగ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.



● ఎగిరే పైకెగిరే..

సంక్రాంతి పండుగంటే యువత మది దోచే పతంగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పది సంవత్సరాలుగా హుస్సేన్‌సాగర్ తీరాన కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాలకు చెందిన పతంగులను ఇక్కడ ఎగురవేస్తుంటారు. రాత్రి సమయంలో విద్యుత్ కాంతుల గాలిపటాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. అంతే కాకుండా సికింద్రాబాద్ పెరెడ్ గ్రౌండ్స్‌లో కూడా కైట్, స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళ ఈ సందడి చూసేందుకు చాలా మంది అక్కడకు చేరుకుంటారు.

● రంగోళి వేడుకలు

సంక్రాంతి అనగానే అందరికీ గుర్తుకొచ్చేది ఇంద్రధనస్సు లాంటి ముగ్గులు, గొబ్బెమ్మలు. అయితే నగరంలో అపార్ట్‌మెంట్ కల్చర్ పెరుగుతుండటంతో ముగ్గులు వేయాలని మనసులో కోరిక ఉన్నా స్థలం లేక మహిళ వెనకడుగు వేస్తున్నారు. ఇలాంటి వారిలో కొత్త ఉత్సాహం నింపేందుకు రంగోళి వేడుకలు జరుగుతున్నాయి. ఫిలింనగర్ బస్తీలతో పాటు ఇందిరానగర్, నందినగర్‌లో కొన్ని స్వచ్ఛంద సంస్థలు వారం రోజుల పాటు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాయి. అందమైన ముగ్గులు వేసే వారికి బహుమతులు కూడా అందచేస్తున్నారు. అంతే కాకుండా మహిళా మనులు వేసిన ముగ్గులు మిగతా వారు చూసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శిల్పారామంలో గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల ఆటపాటలు, జంగమదేవరుల సందళ్లు.. ఇలా ఒకటేమిటి ప్రతి ఒక్కటీ ఆకట్టుకుంటున్నాయి. పంగుడ సందర్భంగా వంటల పోటీలూ నిర్వహిస్తున్నారు.


గంగిరెద్దుల విన్యాసాలు

● ఆ బస్తీల్లో పల్లె వాతావరణం

హిల్స్‌లో అనేక బస్తీల్లో పల్లె వాతావరణం కనిపిస్తోంది. ఫిలింనగర్‌లోని 18 బస్తీల్లో సంక్రాంతి వచ్చిందంటే హరిదాసులు, గంగిరెద్దుల సందడి జోరందుకుంటాయి. బస్తీల్లో రంగులతో వేసే ముగ్గులు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. బంజారాహిల్స్ ఎన్‌బీటీనగర్, నందినగర్, ఉదయ్‌నగర్‌లో పండుగ వాతావరణం సరదాగా ఉంటుంది. భోగి మంటలు వేసి సందడి చేశారు.

● నుమాయిష్ చూద్దాం

ఇక నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నుమాయిష్ పేరుతో ప్రత్యేక ప్రదర్శన జరుగుతోంది. షాపింగ్‌తో పాటు కొన్ని విన్యాసాలను సైతం ఇక్కడ చూడొచ్చు. సాయంత్రం వేళ నుమాయిష్‌కు వెళ్లామంటే సుమారు నాలుగు గంటల పాటు ఫుల్‌టైం పాస్‌తో పాటు పిల్లలో నూతన ఉత్సాహం.



సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బంజారాహిల్స్, జనవరి 14(ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పే పండుగలను గొప్పగా జరుపుకోవాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆదివారం నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో పతంగులను ఎగురవేసి సందడి చేశారు. చిన్నారులకు పతంగులను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతిని మరింత పెంపొందిస్తాయన్నారు. వివిధ రకాల పిండి వంటకాలు, గంగిరెద్దుల విన్యాసాలు, ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటారని తెలిపారు.చిన్న, పెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేసి సంతోషంగా గడుపుతారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్‌యాదవ్, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి, శైలేందర్, నాగులు, బాబూరావు, ఆనంద్‌పాటిల్, అరుణ్ భట్, మహేందర్, ఆరీఫ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


పీపుల్స్ ప్లాజాలో పతంగ్ ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


కాంగ్రెస్ నాయకుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఫిలింనగర్‌లో ముగ్గుల పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు అందచేశారు.


భారత్ జాగృతి ఆధ్వర్యంలో కేబీఆర్ పార్కు వద్ద భోగి వేడుకలు

● భారత్ జాగృతి ఆధ్వర్యంలో భోగి

భారత్ జాగృతి ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద తెల్లవారుజామున భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్‌ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో నగర వ్యాప్తంగా ఉన్న జాగృతి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే పార్కు వద్ద రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో సందడి చేశారు. అనంతరం భోగి మంటలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, కువైట్ అధ్యక్షుడు ఉదయ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, శ్రీకాంత్, సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్, తేజ చౌదరి తదితరులు పాల్గొన్నారు.


ముగ్గుల పోటీల్లో మహిళలు

● సంప్రదాయాలు భావితరాలకు అందించాలి

ఎర్రగడ్డ : మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని నీలిమ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ పి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఎర్రగడ్డలోని ఆసుపత్రి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన తెలుగు పండుగలకు ఒక ప్రత్యేకత ఉంటుందని ఆయన అన్నా రు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ, వైద్యులు, సిబ్బంది అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఎర్రగడ్డలోని పలు ప్రాంతాలలో ఆదివారం తెల్లవారుజామున భోగి మంటలు వేశారు.


ఎర్రగడ్డలో భోగి మంటలు



సంక్రాతి పండగ సందర్భంగా సనత్‌నగర్‌లో జెక్ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజలు తెల్లవారుజామున రహదారిపై భోగి మంటలు వేసి చలి కాచుకున్నారు. దీంతో బస్తీలు, కాలనీల్లో పండగ వాతావరణం నెలకొంది.

రైల్వేస్టేషన్‌లో వస్తువులు జాగ్రత్త : ఎస్ఐ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు తమ వస్తువులపై నిర్లక్ష్యం చేయకూడదని సికింద్రాబాద్ రైల్వే ఎస్ఐ రమేష్ సూచించారు. నాగోల్‌కు చెందిన స్వామి ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చేందుకు ఇస్లాక్ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నాడు. ఈ క్రమంలో స్వామి తన సూట్‌కేస్‌ను రైలులో మరిచిపోయి ఇంటికి వెళ్లిపోయాడు. ఈలోగా రైలులో పెట్రోలింగ్ చేస్తున్న జీఆర్‌పీ కానిస్టేబుళ్లు హరిలాల్, శ్రీనివాస్‌తో పాటు మరికొందరికి రైలులో ఒక సూట్‌కేస్ కనిపించింది. దీన్ని స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈలోగా బాధితుడు ఫిర్యాదు చేసేందుకు జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌కు రాగానే సూట్‌కేస్‌ను సదరు ప్రయాణికుడికి అప్పగించామని అన్నారు. సూట్‌కేస్‌లో బంగారు సిల్వర్ వస్తువులు ఉన్నట్లు తెలిపారు. రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు తమ లగేజీని భద్రంగా చూసుకోవాలని కోరారు.


పోగొట్టుకున్న సూట్‌కేసును ప్రయాణికుడికి అప్పగిస్తున్న జీఆర్‌పీ పోలీసులు



ప్రముఖ సినీ నటుడు శోభన్‌బాబు జయంతి ఉత్సవాలను శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం తార్నాక చౌరాస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శోభన్‌బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ తమ్మలి రామకృష్ణ, అధ్యక్షుడు పద్మారావు, జాతీయ కన్వీనర్ సాయి కామరాజు, ఎంఎస్ఆర్ వర్మ, అశోక్, గంగాధర్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.
- తార్నాక, ఆంధ్రజ్యోతి

● క్యాలెండర్ ఆవిష్కరణ


ఖైరతాబాద్ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు శ్యామ్‌రావు, శివకుమార్, ప్రవీణ్, రమేష్ శ్రీనివాస్, రాజేష్, ఆంజనేయులు తదితరులు


ఖైరతాబాద్ ముదిరాజ్ సంఘం కొత్త సంవత్సరం క్యాలెండరును ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు ధర్మేష్ ముదిరాజ్, సంఘం సభ్యులు తదితరులు


ఖైరతాబాద్ యాదవ సంఘం 2024 క్యాలెండరును ఆదివారం అధ్యక్షుడు బాలయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి మారయ్యయాదవ్, ప్రతినిధులు జ్ఞానేశ్వర్‌యాదవ్, మహేష్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు.



బోయినపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జంపన ప్రతాప్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో మైనంపల్లి పూజలు

బోయినపల్లి, జనవరి 14(ఆంధ్రజ్యోతి): బోయినపల్లి న్యూసిటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో 35రోజుల పాటు తిరుప్పావై పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హన్మంతరావును ఘనంగా సత్కరించగా ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆనంద్, బాబు, రాజు, సదా, నారాయణ, బాలరాజ్, బొల్లు కిషన్ పాల్గొన్నారు.



కల్యాణ తంతును నిర్వహిస్తున్న అర్చక స్వాములు

వైభవంగా గోదా రంగనాథస్వామి కల్యాణం

రాంగోపాల్‌పేట్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని వీరాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గోదా రంగనాథస్వామి వార్ల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చక స్వాములు ఈ కల్యాణ తంతును సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై తన్మయులయ్యారు. అనంతరం తదియారాదన (అన్నప్రసాద వితరణ) గావించారు. గోదా రంగనాథస్వాముల కల్యాణాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి వాతావరణం నెలకొంది. విద్యుత్ దీపాలు, మేళతాళాలు, పూల పరిమళాల నడుమ జరిగిన ఈ కల్యాణ వేడుకల తీరుతో భక్తులు పులకరించి పోయారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం శ్రీనివాసశర్మ, ప్రధానార్చకులు చింతపట్ల బద్రీనాథాచార్యులు, ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లను చేశారు.

20 నుంచి వయోధికులకు క్రీడా పోటీలు

సనత్‌నగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ ఆసరా సర్కిల్ 17 కమిటీ ఆధ్వర్యంలో మోడల్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఈ నెల 20,21 తేదీల్లో వయోధికులకు క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు జె శేషతల్పశాయి తెలిపారు. 60 ఏళ్ల పైబడిన వారికి క్యారమ్స్, జీకే, చదరంగం, టగ్‌ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్స్, బ్రిస్క్ వాక్, తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న వారు 9493974300 నెంబర్‌పై సంప్రదించాలని కోరారు.



పోగొట్టుకున్న సూట్‌కేసును ప్రయాణికుడికి అప్పగిస్తున్న జీఆర్‌పీ పోలీసులు

రైల్వేస్టేషన్‌లో వస్తువులు జాగ్రత్త : ఎస్‌ఐ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు తమ వస్తువులపై నిర్లక్ష్యం చేయకూడదని సికింద్రాబాద్ రైల్వే ఎస్‌ఐ రమేష్ సూచించారు. నాగోల్‌కు చెందిన స్వామి ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చేందుకు ఇస్సాక్ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నాడు. ఈ క్రమంలో స్వామి తన సూట్‌కేస్‌ను రైలులో మరిచిపోయి ఇంటికి వెళ్లిపోయాడు. ఈలోగా రైలులో పెట్రోలింగ్ చేస్తున్న జీఆర్‌పీ కానిస్టేబుళ్లు హరిలాల్, శ్రీనివాస్‌తో పాటు మరికొందరికి రైలులో ఒక సూట్‌కేస్ కనిపించింది. దీన్ని స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈలోగా బాధితుడు ఫిర్యాదు చేసేందుకు జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌కు రాగానే సూట్‌కేస్‌ను సదరు ప్రయాణికుడికి అప్పగించామని అన్నారు. సూట్‌కేస్‌లో బంగారు సిల్వర్ వస్తువులు ఉన్నట్లు తెలిపారు. రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు తమ లగేజీని భద్రంగా చూసుకోవాలని కోరారు.



సనత్‌నగర్ మోడల్ కాలనీకి చెందిన 101 ఏళ్లు పూర్తి చేసుకున్న కల్లూరి రమాదేవిని సన్మానిస్తున్న జేఎస్‌టీ శాయి తదితరులు.

- సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

నింగిని తాకేలా.. పతంగి

- పతంగుల దుకాణాల వద్ద కోలాహలం
- ఆకట్టుకుంటున్న వివిధ రకాల పతంగులు

బౌద్ధనగర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు వారంరోజుల ముందు నుండే పిల్లలు, పెద్దల్లో ఉత్సాహం పొంగుతుంది. ఎటోమూల పతంగులు ఎగురవేస్తూనే ఉంటారు. ఆయా ప్రాంతాల్లో చిన్నా, పెద్ద తేడాలేకుండా హుషారుగా కనిపిస్తారు. పిల్లల కేరింతలు, మ్యూజిక్‌లతో డాన్స్ చేస్తూ పతంగులు ఎగురవేస్తుంటే ఆ మజా వేరే ఉంటుంది. ఏ ప్రాంతంలో చూసినా ఆకాశంలో పతంగులు ఎగురుతూ ఉంటాయి. రాత్రిళ్లు చుక్కల మధ్యలో లైట్ పతంగులు కనబడితే.. ఉదయం పక్షులలా పతంగులు కనిపిస్తాయి. చిన్నపిల్లల నుంచి పెద్దవయస్సు వారు చిన్నా, పెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేయటానికి పోటీపడుతుంటారు. ఆకాశంలో ఎగిరే రంగు, రంగుల పతంగులను చూసి మహిళలు సైతం ఆనందిస్తుంటారు. సంక్రాంతి పండుగ అంటే గొబ్బిళ్లు, రంగు, రంగుల ముగ్గులు, హరిదాసు, గంగిరెద్దు విన్యాసాలు మాత్రమే కాదు.. సంక్రాంతి అంటే ఠక్కున గుర్తుకు వచ్చేది పతంగుల పండుగ. ఆయా సీజన్లను బట్టి పతంగులు మార్కెట్‌లోకి వస్తుంటాయి. వీటితో పాటు డ్రాగన్, ఎరోప్లేన్, స్పైడర్‌మెన్, బోగిమెన్, బ్యాట్‌మెన్, ఫిష్, ఈగల్, టైగర్ తదితర ఆకృతులతో కైట్స్ దర్శనం ఇస్తున్నాయి. పతంగులను ఎగురవేసేందుకు ఉపయోగించే వివిధ రకాల మాంజాలను దుకాణాలలో విక్రయిస్తున్నారు. ఐదు రూపాయల నుంచి ఐదువందల వరకు పతంగులను దుకాణాలలో అమ్ముతున్నారు.

పతంగులకు పెట్టింది పేరు.. వారాసిగూడ..

వారాసిగూడ పతంగులకు పెట్టింది పేరు. సుమారు నలభై సంవత్సరాల నుంచి సి.ధర్మయ్య పతంగ్ హౌస్, సారంగ్ పతంగ్ సెంటర్ పేరిట దుకాణాలు పెట్టి పతంగులను విక్రయిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి పతంగులు తీసుకువెళ్తుంటారు. పతంగుల దుకాణాలతో వారాసిగూడ చౌరస్తా సందడి చేస్తుంది. చిన్నారులు, యువకులు, పెద్దలు పతంగులను కొనుగోలు చేస్తున్నారు. పతంగులు ఎగురవేసేటప్పుడు పిల్లలు తగుజాగ్రత్తలు తీసుకుంటే మంచిది. గోడలు, అపార్ట్‌మెంట్ ట్యాంకుల మీద నిలబడి పతంగులు ఎగుర వేయవద్దు. కరెంట్ స్తంభాలు, చెట్లు, విద్యుత్ తీగలకు వేలాడుతున్న పతంగుల జోలికి పోకుంటే మంచిది. పతంగులు ఎగురవేసేటప్పుడు తదితర జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉంటాయి.



ఇండియన్ పతంగ్‌తో బాలుడు







వివిధ రకాల పతంగులు



వారాసిగూడలో పతంగుల దుకాణం వద్ద రద్దీ

చైనా మాంజా అమ్మటం లేదు



సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలను అమ్మటం లేదు.. సాధారణ సాదీ(దారం)ను యువత కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపటం లేదు. చాలా మంది చైనా మాంజాలను అడుగుతున్నారు. దీంతో పతంగుల కొనుగోలు దారుల సంఖ్య తగ్గింది. రక, రకాల పతంగులను ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చాం. మూడు సంవత్సరాల నుంచి వ్యాపారం నష్టంతోనే నడుస్తుంది.

- రాచకట్ల సారంగపాణి

వ్యాపారం తగ్గుతూ వస్తోంది

కరోనా నుంచి పతంగుల కొనుగోలుదారులు తగ్గుతున్నారు. దీంతో పతంగులు, మాంజాలు, చెటకు, దారాల రేట్లు విపరీతంగా పెరిగాయి. దాంతో పతంగులు కొనుగోలు చేసే వారి సంఖ్య తక్కువగా ఉంది. దూల్‌పేట్ తర్వాత నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నా వద్ద పతంగులు కొనుగోలు చేసి తీసుకువెళ్తారు.

- ధర్మయ్య, పతంగ్ షాపు యజమాని



బోయినపల్లి న్యూసిటీ కాలనీలో జంపన ప్రతాప్ ఇంటివద్ద భోగి మంటల వద్ద మహిళలు



ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

సంప్రదాయబద్ధంగా భోగి వేడుకలు

బోయినపల్లి, జనవరి 14(ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. ఆదివారం బోయినపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుప్పావై పూజలు ఆచరించిన మహిళలు అదే కాలనీలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భోగి పండగ వేడుకల్లో పాల్గొని భోగి మంటలు వెలిగించి సంబురాలు జరుపుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. దీంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది.

తిరుమలగిరి : సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం పతంగుల దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. యువత, చిన్నారులు పతంగులు ఎగురవేశారు. ఇళ్ల మీదకి ఎక్కి పతంగులు ఎగురవేస్తూ పోటీపడ్డారు. డీజేలు పెట్టుకొని సందడి చేశారు.

బౌద్ధనగర్ : సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం భోగి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. బౌద్ధనగర్, సీతాఫల్ మండి డివిజన్లో పలు ప్రాంతాల్లో ఇళ్ల ముందు అందమైన ముగ్గులను వేసి ఆవుపేడ, రేగిపండ్లు, చెరుకుముక్కలు, పువ్వులు పెట్టి పూజలు చేశారు. శ్రీనివాసనగర్‌కాలనీలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కన్నాభిరామ్, నాగభూషణం, దేవుడుకుమార్ తదితరులు కైట్‌లను ఎగురవేశారు. శ్రీనివాసనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో అండాళమ్మపూజ, తిరుప్పావై పఠనం, గోదాదేవీ కల్యాణం తదితర పూజలను నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేష్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.



కైట్‌ను ఎగురవేస్తున్న బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి

సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు కృషి

- పల్లవి గ్రూప్స్ విద్యాసంస్థల చైర్మన్ కొమరయ్య

రాంగోపాల్‌పేట్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : భారతీయ సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలకి తెలిసే విధంగా, అయోధ్య రామ మందిర చరిత్ర చాటి చెప్పేల తమ వంతు కృషి చేస్తున్నట్లు పల్లవి గ్రూప్స్ విద్యాసంస్థల చైర్మన్ మల్క కొమరయ్య అన్నారు. భోగి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని అంజలి థియేటర్‌లో అంబేద్కర్‌నగర్, వాల్మీకినగర్ తదితర బస్తీల్లో నివసించే పిల్లలకు హనుమాన్ సినిమాను ప్రత్యేక షో ద్వారా ఉచితంగా చూపించారు. దాదాపు ఆరు వందలకు పైగా విద్యార్థులకు ఆయన టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా థియేటర్ ప్రాంగణమంతా రామ నామస్మరణతో పాటు జై హనుమాన్.. జైరామ్ అంటూ నినాదాలతో మార్మోగిపోయింది. విద్యార్థులతో కలిసి సినిమాను తిలకించిన అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ఠతో 500 సంవత్సరాల కల నెరవేరుతుందని, భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లోని ఔన్నత్యాన్ని, అయోధ్య రామ మందిర చరిత్రను చాటి చెప్పేలా తమ వంతు కృషిచేస్తున్నామన్నారు. ఈనెల 22వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ ఆలయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రజలందరూ పండుగలా జరుపుకోనున్నారని, అందులో భాగంగా ఉడతా భక్తిగా చిన్నారులకు హనుమాన్ సినిమాను తిలకించేలా ఉచితంగా టికెట్లను పంపిణీ చేసి వారిలో ఆధ్యాత్మికతను పెంపొందించేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రాశ్చాత్య దోరణుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విలువలను మరచిపోతున్న ప్రస్తుత తరుణంలో హనుమాన్‌లాంటి మరిన్ని చిత్రాలు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమరయ్యతో పాటు సినిమా వీక్షించిన బీజేపీ నాయకుడు శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రతి హిందువు ఈ చిత్రాన్ని చూడాలని, అప్పుడే ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయన్నారు.



వివిధ బస్తీల పిల్లలతో మల్క కొమరయ్య

గుంతకల్ రైలులో దొంగతనం

బర్కత్‌పుర, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : గుంతకల్ రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌లోని కుల్కచర్ల గ్రామానికి చెందిన కృష్ణయ్య భార్య గొల్ల విజయలక్ష్మి(28) మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో బోధన్ - గుంతకల్ రైలు ఎక్కి మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా మార్గమధ్య కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బ్యాగును చూసుకునే సరికి అందులో ఉన్న 2.50 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఆదివారం విజయలక్ష్మి కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

పీజేఆర్ క్రికెట్ కప్ విజేత శాఖా స్ట్రైకర్స్ జట్టు

ఖైరతాబాద్ జనవరి 14(ఆంధ్రజ్యోతి): పీజేఆర్ జయంతి సందర్భంగా ఖైరతాబాద్ శాఖా మైదానంలో 3 రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో ఖైరతాబాద్ కు చెందిన శాఖా స్ట్రైకర్స్ జట్టు ట్రోఫీ గెలుచుకుంది. 60 జట్లు ఈ టోర్నమెంట్‌లో హోరాహోరీగా డే అండ్ నైట్ గా జరిగిన పోటీల్లో ఇమ్రాన్ లెవెన్ జట్టుపై శాఖా స్ట్రైకర్స్ జట్టు విజయం సాధించింది. విజేతలకు 25 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేశారు. ఇమ్రాన్ జట్టుకు 10 వేల రూపాయల బహుమతిని పీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ విజయారెడ్డి అందించారు.



విజేత జట్టుకు ట్రోఫీ, నగదు బహుమతి అందజేస్తున్న విజయరెడ్డి



ప్రముఖ సినీ నటుడు శోభన్‌బాబు 88వ జయంతి ఉత్సవాలను శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం తార్నాక చౌరాస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శోభన్‌బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ తమ్మలి రామకృష్ణ, అధ్యక్షుడు పద్మారావు, జాతీయ కన్వీనర్ సాయి కామరాజు, ఎంఎస్‌ఆర్ వర్మ, అశోక్, గంగాధర్, ప్రేమలత పాల్గొన్నారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి

సంక్రాతి పండగ సందర్భంగా సనత్‌నగర్‌లో జెక్ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజలు తెల్లవారుజామున రహదారిపై భోగి మంటలు వేసి చలికాచుకున్నారు. ప్రతి బస్తీ, కాలనీలో ప్రజలు మంటలు వేశారు. దాంతో పండగ వాతావరణం నెలకొంది.

- సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి



ఉప్పల్ శిల్పారామంలో సంక్రాంతి సందడి



శిల్పారామంలో సంక్రాంతి సందడి



ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శన

పెద్ద ఎత్తున తరలివచ్చిన సందర్శకులు

ఉప్పల్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం సంక్రాంతి సంబరాలతో సందడిగా మారింది. ఆదివారం భోగి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్న శిల్పారామం నిర్వాహకులు ఆదివారం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పల్లె పాటలు, హరిదాసు కీర్తనలు, బుడబుడకల, జంగమదేవరుల ఆటాపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులకు సామూహికంగా భోగి పండ్లు పోసే కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా చేపట్టారు. సంక్రాంతి పండుగ ఉట్టి పడేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ, శాస్త్రీయ నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. గంగిరెద్దుల నృత్యాలు చిన్నారులను పెద్దలను మురిపించాయి. ప్రధానంగా శిల్పారామంలోని హంపి థియేటర్ వేదికపై రామునిసిద్ధి ఆధ్వర్యంలో సంగీత కచేరి, సంక్రాంతి భోగి పాటలు, నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.



చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న నిర్వాహకులు



హరిదాసుకు కానుకలు సమర్పిస్తున్న సందర్శకులు